The First Telugu Bi-weekly in Andhra Desa, The only Telugu News Paper for
H E H The Nizam's Dominions

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

హైదరాబాదు—దక్కను

103177

GOLAKONDA PATRIKA HYDERABA

సంపుటము ౫ } ప్రమోదూతనామ సంవత్సర ఫాల్గుణ శు॥ ౪ శనివారము 21-2-31 { సంచిక ౭౭

రైల్వేలవలన అమిత నష్టము

వాణిజ్యపు ఇనుపదారులపై 3 కోట్ల నష్టము

సర్ జార్జిరెయినీగారు భారత శాసన సభవారికి సమర్పించిన ఆదాయవ్యయపట్టిక

సామాన్యాదాయములనుండి రైల్వే ఆదాయములను వేరుపరచినప్పటినుండియు ఇనుపదారులమీద ప్రభుత్వము వారికి లాభమేవచ్చుచుండెను కాని సర్ జార్జిరెయినీగారు భారతశాసనసభవారికి నివేదించిన ఆదాయవ్యయపట్టిక వలన మొదటిసారి రైల్వేలపై ప్రభుత్వము వారికి నష్టమువచ్చినట్లు వ్యక్తమయ్యెను. గత సంవత్సరము వాణిజ్యమునకై వేయబడిన ఇనుపదారులమీద ౫ కోట్లు వచ్చెను, కాని యీసంవత్సరము 3 కోట్లు నష్టము వచ్చునట్లు అంచనా వేయబడినది వాణిజ్యమాంద్యము వలనను కాంగ్రెసువారి ఉద్యమము వలనను గత సంవత్సరముకన్న వాణిజ్యము కొరకైన యినుపదారులలో మొత్తము 7 1/2 కోట్లు ఆదాయము తగ్గినది. మనుష్యుల రాకపోకలవలన ఆదాయమును సరుకుల రవాణామీద ఆదాయమును చాల తగ్గినది. అన్ని వస్తువుల రవాణాలును చాల తగ్గినవి. పెట్టుబడి ధనముపై కలుగు నష్టములను పూడ్చుటకు డిప్రిసియేషన్ ఫండుకు యింక కోటి రూపాయలు జమ చేసినను సంవత్సరమునకు సరిపడ బా రైల్వే ఖర్చులకు యింకొక కోటి కావలసి యున్నను గత సంవత్సరముకన్న ఖర్చుల మొత్తము కోటిరూపాయలవరకు తగ్గునని అంచనా వేయబడినది. ఇదివరకు తప్పులను దిద్దుటవలన డిప్రిసియేషన్ ఫండునుండి వచ్చిన ఆదాయము 84 లక్షలును యీ నష్టములో కొంతభాగమును పూడ్చుటకు తోడ్పడినవి. ఈ సంవత్సరములో రైల్వేఖర్చులన్నిటిని తగ్గించుటవలన యీ ఫలితము కలిగినది ఈస్టు ఇండియన్ గ్రేటు ఇండియన్ పెనిన్సులా ఈస్టరన్ బెంగాలు రైల్వేలలోని చిన్న ఉద్యోగీయుల జీతములు ౨౨ లక్షలవరకు పైగా హెచ్చింపబడినవి, ఇనుపదారులను బాగు చేయుటయందు కోటి రూపాయల ఖర్చు తగ్గింపబడినవి, రైళ్లకు అపాయము లేకుండా నడుపుటకును రైల్వేవారి సామానులను చెడకుండా నుంచుటకును జాగ్రత్త పుచ్చుకొని యితర ఖర్చులలో చాల ఖర్చులు తగ్గింపబడినవి. ఇనుపదారులలో కొన్ని మైళ్లు తగ్గించుటచేత ౫౦ లక్షల రూపాయల ఖర్చు తగ్గినది. రైల్వే పెట్టుబడి ధనముపై వడ్డీ హెచ్చుటచేత 2 కోట్లు హెచ్చుగా యివ్వవలసి వచ్చినది.

1930—31 లో నష్టము

1930_31 సంవత్సరమునందు వాణిజ్యమునకైన యినుపదారులమీద 293 లక్షలు నష్టము వచ్చునని అంచనా వేయబడినది. దేశరక్షణార్థమైన యినుపదారులమీద 219 లక్షలు పోగలవు, కావున మొత్తము నష్టము 512 లక్షలగును. సామాన్యాదాయములకు రైల్వేవారియ్యవలసినది. 574 లక్షలు ఇందుకై యింతవరకు జమ చేయబడిన డబ్బునుండి 1086 లక్షలు. తీసివేయ వలసియుండును, ఇంకను ఆడబ్బులో 5 1/2కోట్లు మిగులును. డిప్రిసియేషను ఫండులో నున్న డబ్బు 4కోట్ల నుండి 16 1/4 కోట్లకు హెచ్చింపబడును. గనుకా సౌకర్యములు కొంచెము హెచ్చునని యు టిక్కెట్టు ఛార్జి సరుకుల చార్జీలు కొంచెము హెచ్చుచేయబడునని యు తలచుచో 1931_31 లో వాణిజ్యముకొరకైన యినుపదారులమీద 9 1/2 కోట్లు వచ్చును అనగా యీ సంవత్సరముకంటె 6 కోట్లు హెచ్చు. ఈ సంవత్సరము పెట్టుబడి ఖర్చులకై డిప్రిసియేషను ఫండులో 37 లక్షలు హెచ్చినను ఖర్చులు 3/4 కోటి తగ్గునని యూహింపబడుచున్నది,

ఖర్చులను తగ్గించుటకు రైల్వేబోర్డువారును వారి ఏజెంట్లును ప్రతిరైల్వే ఉద్యోగియు తోడ్పడవలెనని రైల్వే బోర్డువారు గ్రహించుచున్నారు.

1931—32లో లాభనష్టములు

వడ్డీలమీద 80 లక్షలు హెచ్చును. కాని కంపెనీల కిచ్చు లాభములు 40 లక్షలవరకు తగ్గును. 1931_32 లో వాణిజ్యముకొరకయిన యినుపదారులలో 317 లక్షలు, అనగా యీ సంవత్సరముకంటె 9 కోట్లు హెచ్చు రావచ్చును దేశరక్షణముకయిన యినుపదారులమీద నష్టము 196 లక్షలు పోను 1931_32లో అన్ని యినుపదారులమీద కలసి 121 లక్షలగును. సామాన్యాదాయములకు రైల్వేవారియ్యవలసిన 536 లక్షలకు యిది చాలదు. కావున రిజర్వు ఫండునుండి 415 లక్షలు తీయవలసియుండును సంవత్సరాంతములో మిగులునది 1 3/4కోట్లుగా నుండును. వినను డిప్రిసియేషను ఫండు 5 1/4కోట్లనుండి 21 1/2కోట్లకు హెచ్చింపబడును.

1931—32లో చేయదలచిన పనులు

ఈ సంవత్సరముకంటె 1931_32లో రైళ్లమీద పెట్టుబడి ఖర్చు తక్కువగానుండును. దీనిలో డిప్రిసియేషను ఫండునుండి యీ 9 కోట్లు తీయబడును తగ్గించియిచ్చిన పైకములో మొదట యినుపదారులను ప్రమాదరహితముగా నుంచుటకన్ను చూచి. తరువాత, ఆదివరకు ప్రారంభించిన యినుపదారులను పూర్తిచేయుటకు ప్రయత్నించెదమని రైల్వే బోర్డువారు తెలుపుచున్నారు కొత్తపనులకయి యేర్పరుపబడిన 290 లక్షల రూపాయలలో బర్మాలో సెటాంగ్ బ్రిడ్జి అస్సాములో లాంగ్డాబెల్ ప్లేసిరి రైల్వేలలో సుల్తానపూరు జఫర్ భాను రయిల్వేలో సుల్తానుపూరుకు అవలిభాగము తప్ప తక్కిన అయిన్నన్నియు ప్రారంభింపబడునని నా యూహించుచున్నారు.

ఉపద్రవములు జరుగకుండ యినుపదారులను అట్టె పెట్టుటకును, అవసరమైన సరుకులనే కొనుటకును ద్రవ్యము వెచ్చింపబడును. ఇప్పుడున్న సరుకుల వివిధరయిల్వేలకును పంచిపెట్టుటచే క్రొత్త సరుకుల కొనుగోలు కూడ తగ్గింపబడినది వడ్డీసరకు చాల హెచ్చుటవలన రయిల్వే బోర్డువారు ప్రభుత్వమువారు వెచ్చపెట్టు పనులను ప్రారంభింప వలెనన్నలయియున్నారు. నష్టముగా ఉంటేనమీద యినుప దూలాలనుమాత్రము మార్చకలిప్పను. 1931_32 సంవత్సరములో రయిల్వే పనులమీద మొత్తముఖర్చు 21 3/4కోట్లుగా నుండును దీనిలో 8 1/4కోట్లు డిప్రిసియేషన్ ఫండునుండి తీసివేయబడును 2 కోట్ల రూపాయల సామానులు స్టోరులలోనున్నవి ఇంకా క్యాపిటల్ అకౌంటులో కావలసినది 11-8_0 కోట్లు మాత్రమే.



గ్రామ సమాచారములు

నైజాముసాగరు

(స్వకీయ విలేఖరి)

నిరుద్యోగ నివేదిక

జనాభాలెక్కల పరీక్షను లోకవైపు జరుగుచుండగా పైనా మాంకితపు పత్రికలు యిచట (నిజాంసాగరు) కనబడినవి. ఈ నివేదికలో నిరుద్యోగులు తమ నామధేయమును తండ్రిపేరు స్వగ్రామము వయస్సు విద్య ప్రస్తుతపు ఉద్యోగము పూర్వమేన్నాళ్లు నిరుద్యోగమునందున్నది మున్నగు విషయములను వ్రాసి జనాభాలెక్కల అధికారికొసగవలయునట. ఈ విషయములన్నియు ఇంగ్లీషుభాషలోనే వ్రాసియున్నవి కాన, తెలుగు తెలిసినవారికి దీనితో సంబంధములేదు ... కాబోలును మరొక చిత్తమేమనగా మెట్రికులేషను లేక దానికి సరియైన పరీక్ష ఉత్తీర్ణులైనవారే విద్యావంతులని గ్రహింపవలయునని యున్నది. అటులైన హైదరాబాదులో ప్రవేశములేని సంస్కృతాంధ్ర పండితులు విద్యావిహీనులేనా! మెట్రికులేషనుకన్న తక్కువ విద్యగలవారు విద్యావిహీనులనియు వారు యీ నివేదికను పూర్తిచేయ వీలులేదనియు తేలుచున్నది. అట్టి విద్య నభ్యసించిన విద్యావిహీనులు నిరుద్యోగులుగా యున్నను ఉద్యోగపదవులయందున్నట్లేకదా యూహింపబడును. ఈ నివేదికను ప్రచురించుటచే ప్రభుత్వమువారి అభిప్రాయము మెట్రికుకన్న యున్నత విద్య నభ్యసించినవారిలో పనిలేక పరితపించువారి సంఖ్య గ్రహించి వారికి నూతన పదవులను కల్పించుటయై యుండవచ్చు తక్కువవారికగాదేమో? వారికి జీవింప నర్హతలేదేమో! ఇంతదూరమెందుకు నైజాముసాగరు ప్రచండసామ్రాజ్యము పూర్తిచేసిన నిజామత్ విద్య నేర్చినవారే పై నివేదిక ప్రకారము వారు విద్యావిహీనులే మిడిల్ చదివినవారే. వీరిచేత వర్ణనాతీతమైన పని జరిగినది ఇంగ్లాండుకు వెళ్లి అన్యభాషతో విద్యనందినవారుకూడ వీరిపై నాధారపడియున్నారు.

మెట్రికులేషనుకన్న తక్కువవిద్యగలవారిలో పనిలేనివారి సంఖ్య కనగొనుట వలన బయలుపడు అసంఖ్యాకులకు జారులకు పనులనిప్పించ మార్గావింపబడిన ప్రభుత్వమువారియెడ ద్రోహ మగునేమో!

నిజాంసాగరు చరిత్ర

... గారు ఆయుర్వేదవైద్యము తెంపాత్వ వారి రోగములను నయపరిచి నైజాంసాగరు చరిత్రను వ్రాసియున్నారు. ... చంపాదియున్నారు. దీనిలో ఉన్నతోద్యోగుల వాగడియు విశేషముగాగలదు,

బూర్గుం పహాడు

(స్వకీయ విలేఖరి)

అధికారుల రాకపోకలు

ఈ మధ్య సివిల్ సర్జను గారు త్రివటము వచ్చి రెండుమూడు రోజులుండి ఆసుపత్రిని తనిఖీచేసి వెళ్లిపోయిరి. కలెక్టరు మదద్గారు మోహమెదీయాం సాహెబు వచ్చి కుక్కునూరు చాకీ ఏదో మొకద్దమా విచారించుటకై వెళ్లివచ్చిరని తెలియుచున్నది.

సంస్థానాధీశ తాహశ్శీలుదారు నవర్శణరావుగారు రోగముల వినాశముల నిమిత్తం తాలూకా పట్టికి దౌరా వెళ్లిరి.

సబ్ తాహశ్శీలుదారు మీర్ ... సాహెబు చాలా రోజుల తరువాత పనిపంపినారు.

సర్కారు పాఠశాల

ఇందు బాలకుల శిక్షణము గురించి మద్దెశించియున్నారు. ఇరువురు ప్రధానోపాధ్యాయులు ఖాల్వా ముర్షీద్ సాహెబుగారును రంగారావుగారు చాల శ్రద్ధ వహించుచున్నారు. కొందరు విద్యార్థులకు తరిబీతు చేయుచున్నారు. బాడ్ మింటన్ ఫుట్బాలు మున్నగు ఆటలను గూడ నేర్పరచి శారీర వ్యాయామమును ప్రోత్సహించుచున్నారు.

గ్రంథాలయము

గ్రంథాలయము చాల విద్యాభివృద్ధి నొందుచుండుట యున్నది అందుకు తగినట్లు స్థానిక ప్రముఖులు తోడ్పడుచుండుటయు ... విచారకరము.

మర్దుంషుమారి

సర్కారులో లెక్కల తయారు చేయుటకు గాను అధికారులు చాల హడావుడి చేయుచున్నారు. మర్దుంషుమారి కునిందాలు తనిఖీ కునిందాలు శ్రద్ధ వహించి ఆఖరుగింతికి సరియైన లెక్కలు తయారు చేయుచున్నారు.

కుక్కునూరు

బకాయిదారుల వసూలు నిమిత్తము సంస్థాన్ తాహశ్శీలుదారు గారు దయచేసిరి. మీరు గిర్దావరు సాహెబుగారి సహితం ఇచ్చటనున్న లోకల్ ఫండు స్కూలుకు విచ్చేసి బాలుర పరీక్షించిరి ౨౦ మంది విద్యార్థులు గలరు. గ్రామస్థుల కోర్కెనుకూడ చెప్పుకొనిరి. ఉర్దూ ఉపాధ్యాయుని ఏర్పాటునుగురించి ప్రయత్నించెదమని సెలవిచ్చిరి. బాలురకు ఫలహారము లపంచి వెడలిపోయిరి. గ్రామస్థులింక మహాజరునిచ్చుకొనినటుల తెలియుచున్నది.

కాలస్థితి

చలి తగ్గుచున్నది. జొన్న నరయిరా కోతలు పూర్తియైనవి. గతవత్సరము పంట నష్టములో ఎందరో సాహుకారులు పొలములపైవచ్చి కొనుక్కొని వెళ్లారు. ఇప్పుడు అడిగేదిక్కు మాచేదిక్కులేదు. ... తరుణము కూడా వచ్చినది రకముల చెల్లించవలయునను భావముననుభవించుచున్నది. ... వ్యాపారముల ... ములవిషయములలో దయచూపవలె ... అర్థికశోధనములుగ నున్నవి కావున అనేక పరిస్థితుల ... ప్రభువులు తమ రకములకొరకు ... సహాయములను చేయ ప్రార్థితులు.

రుద్రంకోట

ఇచ్చట యిక్కడ బాలుగా విద్యాభివృద్ధి జరుగుచున్నది. నూతనముగా ఇచట ఒక గ్రంథాలయము నెలకొల్పబడునని తెలియుచున్నది. ... దీనికి ప్రోత్సాహమునకు ... కార్యరూపమును దాల్చుగాక!

దేవరకొండ

(స్వకీయ విలేఖరి)

కేంద్రసంఘ ప్రచారకులగు ఉన్నవ వేంకటరామయ్యగారు ఇటీవల ఇచ్చటికి విచ్చేసిరి. మహాసభ పనులయందు ప్రచారకులును ఆహ్వాన సంఘ కార్యదర్శియగు శ్రీయుత పగడి మల్లయ్య పద్మశాలీయులు నిమగ్నులైయున్నారు.

సామగ్రికొరకు నల్లగొండకు బండ్లు పంపబడినవి వంటచెరకునై బండ్లు వెళ్లినవి. పాకశాల పూర్తియైనది. భోజనశాల తయారు చేయబడుచున్నది. విరాళము ... వచ్చుచున్నవి. పరస్థానికులకు వైశ్యులు భోజనాదిసహాయములను స్థానిక వైశ్యులు తామే చేసెదమనుకొనుచున్నారు. ఆహ్వానసంఘమువారు మహాసభకు ... లేఖల నిచ్చుచున్నారు. స్త్రీల సభ విషయములోకూడ నేర్పాట్లు చేయబడుచున్నవి. ఆహ్వాన సంఘాధ్యక్షులగు శ్రీయుత పులిజాల వెంకట రంగారావుగారు అహ్వానపత్రము ఏర్పాట్లనుజూచుటకు విచ్చేయుచున్నారని తెలిసినది.

హనుమకొండ

(స్వకీయ విలేఖరి)

మర్దుంషుమారీపత్రములలో కొన్ని చిక్కులు కలుగుచున్నవి. అఖిలభారత సనాతన కర్మ ... పాలి కంచర, కమ్మర వడ్ల, పనులుచేయువారు విశ్వబ్రాహ్మణులుగా చిరకాలమునుండి వ్యవహరింపబడుచున్నను మర్దుంషుమారీ కాగితములలో వారిని శూద్రులుగ పరిగణించుచున్నారు. వేదవిహితమైన కర్మలు యజ్ఞోపవీతధారణ మున్నగు సంస్కారములు జరుగుచున్నప్పటికిని బ్రాహ్మణ తెగతో భేదమున్నట్లు విశ్వబ్రాహ్మణ నామధారణ మొండినప్పటికిని విశ్వబ్రాహ్మణ నామమును వ్రాసికొనుటలో అభ్యంతరము కలిగించబడుచున్నది. ఇట్లే ... గవర్నమెంటువారిచే మంగలవారు, నాయీబ్రాహ్మణులుగ వ్యవహరింపబడవచ్చునని అంగీకరింపబడినను అట్లు వ్రాయుటకు చెప్పినను తప్పుపద్ధముగా వ్రాసికొనుటచే సంఘనాయకులగు జనపాల రంగారావుగారు ఇచ్చటికి హైదరాబాదునుండి విచ్చేసిరి. పెద్ద కొకంతో కలసి ఈ విషయమున మాట్లాడిరి. కాని తాలూక్దారుగారు ... నిరాకరించినట్లు తెలిసినది. నాజం మర్దుంషుమారీగారు ప్రత్యేకముగా ఏ విధయమున ఆజ్ఞనిచ్చినగాని వ్రాయుటకు వీలులేదని సెలవిచ్చిరట. నిజామురాష్ట్రములో ౫ నెలల క్రిందనే వరఖాస్తు పెట్టుకొనినను ఇంతవరకు ... కొరకు బ్రిటిషు ఇండియాలోని దేశీయ సంస్థానములలోను అమలులో ... రాష్ట్రీయాధికారులు సత్వరముగా ... చేసెదరని నమ్ముచున్నాను,

---

మ. రా. రా. పగిడిమర్రి మల్లయ్య వకీలు

పద్మశాలి ఆహ్వానసంఘ కార్యదర్శి

దేవరకొండ గారికి —

అర్యా!

ద్వితీయ ఆంధ్ర మహాసభను దేవరకొండలో ... జరుపుటకు ... కార్యదర్శిత్వ భారములను వహించిన మీ పద్మశాలి సోదరుల పక్షమున నేనభినందించుచున్నాను.

అఖిలభారత పద్మశాలీయ మహాసభవలన పద్మశాలీయ కార్యాధిక్యము ... ఆంధ్ర మహాసభ కార్యభారమును వహించుటచే పద్మశాలీయ సోదరులందరు గర్వపడవలసియున్నది. పద్మశాలీయ సోదరులకు ... ద్వితీయ మహాసభ ... మొదలగు సభలకు ... ప్రతినిధులతోపాటు సంఘ స్థాపనా ప్రయత్నము చేయుదురుగాక యని కోరుచున్నాను. ... మహాసభయొక్క చిత్తు తీర్మానములలో వేయ్పించుటకై ... చేయుచున్నాను.

౧. కార్తీకల ప్రస్తుత ... తొలగించి వారియందు ఐకమత్యమును నెలకొల్పుటకు విద్యా ... సాంఘిక ... ఆవసరమగు నేర్పాట్లు చేయుటకు విద్యాధికులను నియమించ గోరుచున్నారు.

౨. స్త్రీ వివాహ విషయములో సెన్సివరా ... నియమము తీర్చబడుచున్నది గాని పురుషులుకూడ యుక్తవయస్సు వచ్చిన తరువాత ... కుటుంబ పోషణను ... సమర్థులైయుండి ... సాంఘిక ... గల కుటుంబములోని కన్యను రజస్వలానంతరమునే వివాహమాడవలెను. విద్యార్థులు తమ విద్యార్థి దశ ముగియువరకు వివాహము ... తలపెట్టవలదు.

ఇట్లు విన్నవించు పద్మశాలీయ సోదరుడు

మాటేటి సాపయ్య ... కిరీంటబాదు

నాగిరెడ్డిపల్లి

గోలకొండపత్రిక
ప్రమాదూతినామ సం॥ర ఫాల్గుణ శు॥౮
శనివారము

దేశభాషలు - కచ్చేరీ వ్యవస్థ

ప్రథమ ఆంధ్ర మహాసభలో గతవత్సరము చేయబడిన తీర్మానములలో ౧౭వ తీర్మాన మిట్లున్నది

“గ్రామస్థులకు అనుకూలముగా నుండుటకై మున్సిఫ్ అదాలతులలోను, సబ్ రిజిస్ట్రారు కచ్చేరీలలో వ్యవహారములు యింగ్లీషు ఇలాకాలో వలె జనుల దేశభాషయందే జరుపుట అత్యవసరమని ఈ మహాసభవారు ప్రభుత్వము వారికి సూచించుచున్నారు”

పై తీర్మానము ననుసరించి కేంద్రాంధ్ర సభ్యులును, మహబూబునగరము జిల్లా వాస్తవ్యులును నగు శ్రీయుత ఎం. నారాయణరావుగారు (హైకోర్టు వకీలు) న్యాయ శాఖాధికారులతో నుత్తర ప్రత్యుత్తరములు జరిపి దేశభాషల ప్రాముఖ్యతను సూచించిరి. “న్యాయస్థానముల వ్యవస్థయందు తక్షణమే మార్పు అవసరము” అను విషయమును గురించి “మష్వారక్” పత్రికలో శ్రీనారాయణరావుగారు వ్రాసి యుండిరి.

న్యాయస్థానముల వ్యవస్థతో అమీరులకెంత సంబంధముగలదో దానికంటె నెక్కువ సంబంధము బీదలకును, గొంగళ్లను కప్పుకొను తెగలవారికిని గలదు. ధనవంతులకంటె నెక్కువగా బీదసాదల హక్కులు సంరక్షింప బడుట అత్యవసరము. మన న్యాయస్థానముల ప్రస్తుత వ్యవస్థయందనేక లోపములుండుటంబట్టి ఈ విషయమును [illegible] లేదు. జనులకు న్యాయము ప్రసాదింపబడుటలో లోపభూయిష్టమైన వ్యవస్థ తన కర్తవ్యపాలనమును గిలిగించుచున్నది.

ప్రస్తుతము ప్రతిదినము అదాలతులలోని [illegible]యందు ముఖ్యముగా గానబడు లోపమును గురించి మాత్రమే విచారింతము. దీనిని నివారించుటకు న్యాయశాఖయొక్క ఉన్నతాధికారులును, ప్రభుత్వమువారును ప్రయత్నించెదరు గాక!

మన న్యాయస్థానములలో వ్యవహరింపబడు భాష ఉర్దూయై యున్నది. జనసామాన్యము వాడుకొను భాషలు మహారాష్ట్రము, కన్నడము, తెలుగు. సాక్షులు తమ సాక్ష్యమును గూడ స్వభాషయందే నొసగుచున్నారు. నిందితులుగూడ తమ హృదయాంతర్గత భావములను తమమాతృభాషయందే వెల్లడించుచున్నారు. సాక్షులయొక్కయు, నిందితుల భావములను సరిగా తేటపరచునట్టి మార్గముననే నవి గ్రంథస్థము చేయింపబడుటయే సరియైన న్యాయ పద్ధతియగును. ఇట్టి రికార్డుపైననే న్యాయ పరిశీలన జరుగవలెను. కాని దురదృష్టవశమున న్యాయశాఖలో పనిచేయు అధికారులు దేశభాషలందు ప్రవేశము గలవారు కారు. సాక్షులకు, నిందితులకు అదాలతు భాష తెలియదు. వీరిరువురి మధ్య అనగా అధికారవర్గము, సాక్షులు, నిందితుల పరస్పర భావములను వెల్లడించుటకు భాషాంతరీకరణము చేయు[illegible] నలసివచ్చుచున్నది. ఈ కార్యము సులభమైనదిగను, అంత ముఖ్యమైనదిగా నిదిగను తలపబడుచుండుట గూడ దురదృష్టమే. పరస్పర భావప్రకటనకార్యము కఠినమైన భాషాంతరీకరణ కార్యభారము అసాధారణమైన ప్రజ్ఞతో గూడికొనినదై యున్నది. తర్జుమా చేయుటకు నియమింపబడు ఉద్యోగులు ఉభయభాషా ప్రవీణులై యుండుట అవసరమైయున్నను కాని అమలు తద్విరుద్ధమై యుండుట మనము చూచుచున్నాము. ఈపద్ధతి నిర్మూలింప బడుట అత్యావశ్యకము. నిందితుల వాఙ్మూలములు వారి మాతృభాషయందే గ్రంథస్థము చేయింపబడుటయే ముఖ్యమైనపని. ఇట్లే చేయవలెనని నియమములున్నప్పటికిని మనము జూచినచో నూటికొక నిందితుని వాఙ్మూలమైనను మాతృభాషలో రికార్డుచేయబడుచున్నదాయని సందేహముగలుగును. భాషాంతరీకరణ మొనర్చువారు కూడ అంత విశ్వాసపాత్రులును ఉభయ భాషా ప్రవీణులునుగను లేకుండుటచే వారు చెప్పువానిపైన సంపూర్ణ విశ్వాసముంచుటకు వీలులేదు. కనుక వీనిపై నాధారపడియుండు తీర్పులు న్యాయపథమున నుండకపోవుట గూడ కొన్ని సమయములందు సంభవించును.

మన రాష్ట్రములోని ఉన్నతన్యాయ సభయొక్క ప్రధాన న్యాయాధీశులు అనేక పర్యాయములు గస్తీలద్వారాను, అహకాముల మూలమునను నిందితులయొక్క వాఙ్మూలములను వారి మాతృభాషయందే రికార్డుచేయ వలెనని నియమమేర్పరిచి యున్నారు. ఇట్లు జరుపుటకు వీలులేనిచో భాషాంతరీకరణ మొనర్చుటలో చాలాజాగ్రత్త వహింప వలెనని హెచ్చరించి యున్నారు. ఈవిషయము నేడెంతవరకు శ్రద్ధవహింప బడుచున్నదో స్పష్టమే. అదాలతులతో సంబంధము గలవారందరును నైకకంఠ్యముతో నీవిషయమున అదాలతు పని, వ్యవస్థ ప్రయోజనకారి గాలేదని చెప్పగలరు. ఈ విషయము ముఖ్యమైనదని వాదించుటకు మేము వెనుదీయము కాని ఇంతకంటె నెక్కువ లోపము గనబడుచున్నందున “ఉత్త ముండకంటె అత్త ముండ మేలు” అని మాత్రము చెప్పవలసివచ్చుచున్నది.

మన రాష్ట్రములోని దివానీ భాగమునందు గౌరవ న్యాయాధిపతులకు మూడవదర్జా అధికారములు గలవు. మున్సిఫులకు ఫౌజ్దారీలో జిల్లామెజిస్ట్రేటు యొక్కయు, దీవానీలో ౧౦౦౦ రూ. అభియోగములను విచారించు అధికారములు గలవు. బ్రిటీషు ఇండియాకంటె ఈ విషయమున మనమెంతో ముందున్నాము. మనశాఖాధికారులలో నుండు ప్రతి యొక్కనికిని అన్నిటికంటె నెక్కువయైన న్యాయస్థానము నుండి న్యాయమును బడయు సౌకర్యమున్నది. కాని నిట్లు నిర్భయముగా చెప్పుటకు హృదయ కంపము గలుగుచున్నది. ఏలననగా మనము నిజమైన న్యాయమును బడయుటలేదు. ఇందుకు ముఖ్యమైన కారణము నరయుదము. గొప్పఅధికారములుగల మన మున్సిఫ్, మెజిస్ట్రేటుల వద్ద వాఙ్మూలము లిచ్చు సాక్షులలోను, కక్షిదారులలోను నెక్కువభాగము అదాలతీ భాష తెలిసినవారు కారు. న్యాయస్థానము [అదాలత్] నకు దేశభాషల పరిచయములేదు. భాషాంతరీకరణము చేయు ఉద్యోగులు నియమింప బడియుండరు, కనుక తీర్పుచెప్పువారు తమకు తెలియని భాషలో జరుగు వ్యవహారమును నెట్లు పరిశీలించ గలరు? ఈ స్థితులలో “దుబాసి” (తర్జుమా పనిచేయువారు సామాన్యముగా అదాలత్ చపరాసీయో లేక మరెవ్వరో నొకరో) యైయుండిన ముఖ్యమైనట్టియు, బాధ్యతాయుతమైనట్టియు కార్యభారమును నిర్వహించి న్యాయస్థానమునకు న్యాయపరిశీలన కార్యమునందు తోడ్పడుదురు. తర్జుమాయైనను పక్కాకి పక్కాగాని వాడుక మాటలలోగాని జరుగదు. కొన్నివేళలందు వీరు చెప్పినదొకటి వారు చెప్పినది మరియొకటియై యుండును. కనుక సరియైన న్యాయమును బడయుట మిక్కిలి కష్టతరముగుట సంభవించును, కనుక ఉన్నతన్యాయశాఖాధికారులీ విషయమున శ్రద్ధవహించి ఈలోపము తొలగించుటకు కృషి సలిపెదరని నమ్ముచున్నాము. ఇయ్యది వారి విధ్యుక్త ధర్మమని హెచ్చరించుచున్నాము.

ఈవిషయమును అధికారవర్గము ఒక్కజవాబుతో తేల్చివేసెదరని మాకు తెలియును. ప్రస్తుత మిట్టి యేర్పాటు చేయుటకు “గుంజాయిషు” లేదని చెప్పుటయే వారి జవాబై యుండును. న్యాయము ప్రసాదింపబడుటలో నిజమాఖ్యతృప్తికరమైనది గాజాలదని ప్రపంచమంతకును విదితమై యున్నది. కనుక అధికారవర్గము జనసామాన్యముయొక్క అవసరమును, ప్రజాభిప్రాయమును చేయూతగాగొని ప్రభుత్వము నీవిషయమున బలవంతపెట్టవలెను. న్యాయశాఖా వ్యవస్థయందు విస్పష్టముగా గానవచ్చుచున్న నీకళంకమును దొలగించుటకు కృషిసలుపవలెను. జనులు సరియైనన్యాయమును బడయవలెననుటయే మాదృష్టియందున్న విషయము. వ్యవస్థను విమర్శించి కళంకములను ఆక్షేపణాపూర్వకముగా జూపించవలెననెడి యుద్దేశ్యమే మాత్రము గాదు. ప్రజాభిప్రాయముతో బాటు అధికారవర్గముయొక్క సహాయముతో ప్రభుత్వమువారి దృష్టినిట్లు నాకర్షించుచున్నాము. కనుక లక్షలకొలది రూప్యములు రాష్ట్రీయ ప్రాంతములకై వినియోగింపబడుటయు రాష్ట్రీయుల యోగక్షేమమునకత్యంతావసరమైన వ్యయమునకై గుంజాయిషులేదనుటయు నర్థరహితమైన పద్ధతిగాజాలదు. కనుక ప్రభుత్వమువారీ విషయమున శ్రద్ధవహించెదరుగాక!

వివిధవార్తలు

కాశీలో హిందూ మహమ్మదీయుల కలహములు

మత విషయములందు ఆంతయు ప్రఖ్యాతి వహించిన కాశీ పట్టణమున, మున్నెన్నడు కని విని యెరుగని హిందూ కొట్లాటలు సంభవించినవి. దుకాణము లన్నియు మూయబడినవి ప్రప్రథమమున గణేశ్యమేధ ఘాటులో నొక పెద్ద దుకాణదారుడగు మహమ్మదీయునొకని నెవ్వరో రాత్రి యింటికిపోవు దారిలో తుపాకి కాల్చి చంపిరి ఎవ్వరయినదియు నేటివరకింకను తెలియలేదు పిమ్మట ప్రతి వీధులోను ఘోర హత్యలు జరిగినవి మహమ్మదీయు లనేకులు హిందువుల గృహములలో ప్రవేశించి దయనూలి యబలలయిన స్త్రీల ననేకుల వక్షస్థలముల కోసివైచి బిడ్డలనంతే మొందించి పురుషుల తుదముట్టించిరి. పెక్కు గాయములు తిని చావునకు సిద్ధముగా నున్న హిందూ మహమ్మదీయ శవములు వాడవాడల గనిపించుచుండెను గణేశ ప్రసాద నుగొప్ప న్యాయవాది నొకని గాల్చిచంపిరి శుక్రవారమునాటి ప్రొద్దునకు ౭౮ మహమ్మదీయులును ౧౩ హిందువులును పరలోక ప్రాప్తి నొందిరి ఏ మార్గమునందునను జనులే కానరయిరి మహమ్మదీయులెక్కువగా నున్న మధుబ్రాగ్ అలిపూర డాక్ మున్నగు ప్రదేశములలో పోలీసువారుండి లోని వారిని బయటకును వెలుపలివారిని లోనికి పోనీయకుండిరి గాయములు తగిలిన మహమ్మదీయు లనేకుల గవర్నమెంటు హాస్పిటలులోను హిందువులు మలబారి హాస్పిటలులోను చికిత్స నొందుచున్నారు

ఇప్పుడు శాంతి నెలకొల్పబడినది అయినను ముఖ్య వీధులలో ఇంకను దుకాణములు తెరువబడలేదు తపాల వ్యవహారములు ఉత్తరముల బట్వాడా జరుగుచున్నది

వేంకటప్పయ్యగారి విడుదల

శ్రీయుత దేశభక్త కొండా వెంకటప్పయ్యగారు కన్నానూరునుండి ఈ నెల ౧౭వ తేదినాడు విడుదలగావింపబడిరి ౧౮వ తేదివాటి యుదయమున వీరు మదరాసుచేరిరి

భగతుసింగు మరణదండన

నూతన పంజాబు కుట్రకేసులో నుద్దాయీల తరఫున సాక్ష్యమీయవలసి యున్నందున భగతుసింగు ప్రభృతుల మరణదండన నిలిపియుంచ వలసినదిగా నుద్దాయీల తరఫు వకీలు ప్రభుత్వ కార్యదర్శికి తంతివంపిరి

ఢిల్లి పౌరుల ప్రార్థన

ఢిల్లిపౌరు లందరు భగతుసింగు సుఖదేవ్, రాజగురు గారలపై విధింపబడిన మరణదండన తీసివేయవలయునని వైస్రాయిగారికి ప్రార్థన నంపుకొనిరి

౧౮౧౮ వ సెక్షన్ సవరణ

౧౮౧౮ సెక్షన్ దుర్వినియోగము కాకుండ సవరింపవలయునని, గయాప్రసాదసింగు గారు శాసనసభలో తెచ్చిన సవరణబిల్లును ప్రజాభిప్రాయమునకు పంపుటకు ప్రభుత్వమువారు రంగీకరించిరి

వలంటీరులను పంపుట

పంజాబునుండి కరాచీకి రాకపోకలు [illegible] యనూనియాని ఘోరముల నమకూర్చుటకును సమ్మతించిన వేయిమంది వలంటీరులను పంపవలసి సర్దారు మంగళసింగు గారు సింధురాష్ట్ర కాంగ్రెసు [illegible]

స్థానికవార్తలు

నిజాము శాఖా మంత్రి గారితో సంప్రదింపు

కేంద్రసంఘ కార్యదర్శిగారి కోరిక పైన కారవనియు [illegible] పోలీసుశాఖా మంత్రులగు టి. జె. టాస్కరు దొర [illegible] ౧౭ వ ఫిబ్రవరి ౧౯౩౧ వ గురువారమునాడు పగలు [illegible] గంటలకు కార్యదర్శిగారితో సుమారు ౧౪ గంటలు [illegible] నిజాము రాష్ట్రాంధ్రోద్యమ చరిత్రంతటిని మిక్కిలి శాంతముతో వినిరి. కేంద్రసంఘ ప్రచురముల [illegible] టిని వివరముగా చూచి వాని యుద్దేశ్యములను తెలిసి [illegible] వీరు చూపిన శ్రద్ధయు అభిమానమును ప్రశంసార్హమైనది

(ఎచ్ ఎక్)

సరోజిని దేవిగారు

హైదరాబాదు న్యూసు సర్విసు ప్రతినిధి శ్రీమతి సరోజినీదేవిగారిని భారతదేశపు ప్రస్తుత క్లిష్ట పరిస్థితులను గూర్చి విచారించగా ప్రస్తుత పరిస్థితులనుబట్టియు, తాము [illegible] చుండుటచేతను ఏమియు చెప్పజాలకున్నామని నుడివిరి

శ్రీమతి దేవిగారు ఇచ్చటికి వచ్చినవాటినుండి పలువురి మిత్రులతో కలియుచుండుటను, బంధువులను చూచుచుండుటను నిమగ్నలైయుండిరి శిరి ముఖలక్షణములను బట్టి చూచిన వీరారోగ్యముగా నున్నట్లు గన్పట్టుచున్నది కాని వీరు కారాగారమునందున్న సమయమున శిరచేతి బాధిన ప్రేలు నెముక జేణకటచే కొంత బాధ ననుభవించుచున్నారు ఎక్సరే యాపరేషను బొంబాయినందు చేయుదురు

శ్రీమతిగారు హైదరాబాదు [illegible] మీ పని మీరు చేయుడు అని సందేశ మొసగిరని తెలియుచున్నది. శ్రీమతిగారు నిన్న ఇచటనుండి బయలుదేరిరి

(ఎచ్ ఎక్)

జమైసన్ గారు

నిజాం స్టేటు రైల్వే ఏజెంటుగు జెమిసన్ గారు తీవ్ర రోగబాధా పీడితులైనందువలన తమ స్వస్థానమగు ఇంగ్లాండునకు నేటిదినము ప్రయాణమైరి. (ఎచ్ ఎక్)

ఆంధ్ర మహిళా సభాధ్యక్షురాలు

దేవరకొండలో జరుగు ద్వితీయాంధ్ర మహిళా సభకు శ్రీమతి టి. వరలక్ష్మమ్మగారధ్యక్షురాలుగ ఎన్నుకొనబడిరి.

దేవరకొండ మహాసభకు వెళ్లు ప్రతినిధులకు మోటారు సౌకర్యము

శ్రీయుత కృష్ణాజీ రాయుడుగారి ఉదార సహాయ ఫలితముగా దేవరకొండకు వెళ్లదలచు ప్రతినిధులకును ప్రతినిధ్యర్థులకును మిక్కిలి తక్కువధరకు మోటారుకార్ల ఏర్పాటు అయినవి కనుక ఈ ప్రత్యేక సౌకర్య లాభ [illegible] పెక్కండ్రు దేశీయులు పొందెదరనియు [illegible] వెంటనే తమ పేర్లను కేంద్రసంఘ కార్యాలయమున చేయించుకొన ప్రార్థితులు.

దేవరకొండకు బాదేపల్లి కల్వకుర్తి మార్గముల వెళ్లుటకు నిశ్చయించబడినది.

ప్రతినిధుల టిక్కెట్లు

ద్వితీయ ఆంధ్ర మహాసభ ప్రతినిధి టిక్కెట్లు నిజాం రాష్ట్రాంధ్రజన కేంద్రసంఘ కార్యాలయమున హైదరాబాదునందును సిలివాని శాఖలో నల్లగొండయందును లభింపగలవు.

[illegible]గారు

[illegible] [illegible] ఇచటికి వచ్చిరి.

[illegible]

[illegible] [illegible] యున్నది

గ్రంథవిమర్శనము

వ్యవసాయకులకు కొన్ని సూచనలు.—

గ్రంథకర్త సర్వోత్తమరావుగారు. బి. ఏ. ఎల్. ఎల్. బి. మాహతమిం జిరాయత్ ఆఫీసు, ప్రకాశకులు నిజాం రాష్ట్రాంధ్ర జనకేంద్ర సంఘము హైదరాబాదు వెల ఒక అణా.

ఈపొత్తము నిజాం రాష్ట్రాంధ్రజనకేంద్రసంఘముయొక్క ఏడవ ప్రచురణము దేశాభివృద్ధికి వివరమగు మార్గములలో వ్యవసాయాభివృద్ధి ముఖ్యమైనది కనుక ఆంధ్ర మహాసభ తీర్మానుసారము ఇది ప్రకటింపబడినది, గ్రంథకర్తలు ప్రభుత్వ వ్యవసాయ శాఖయందు అనేకయేండ్లు పనిచేసిరి, ఆంధ్ర ప్రాంతములలోని భూములయొక్కయు వ్యవసాయ పరిస్థితులయొక్కయు అనుభవమును సంపాదించినవారు ఇట్టివారు వ్యవసాయకుల ఉపయోగమునకై పొత్తము వ్రాయుట ప్రశంసింపదగియున్నది

ఇందు భూమిని సమముగ జేయుట, భూమిని పిదపర చుట, విత్తనములు విత్తనము చేయు విధానము, పైరుల మార్పు పైరుల సంరక్షణ, ఎరువులు, పశుపోషణ, ధాన్యవిక్రయ విధానము, వ్యవసాయసంఘ స్థాపన, ఆది వ్యవసాయకులు తెలిసికొనదగు ముఖ్య విషయములు వివరింపబడినవి ప్రస్తుతము కృషీవలులు ఏ పద్ధతు లవలంబించుచున్నారో అవి యెంతవరకు లాభప్రదమో, వ్యవసాయ మభివృద్ధి చెందవలయునన్న యేమార్పు లవసరమో ఇందు సూచింప బడినవి ముఖ్యముగ ప్రతిరైతు దీనిని చదివితీరవలయును ఇట్టి దేశోపయోగకరములగు పొత్తములను ప్రకటించి స్వల్పవెలకొసగుచున్న నిజాం రాష్ట్రాంధ్రజన కేంద్రసంఘమువా రెంతయు ప్రశంసనీయులు.

శాంతి స్థాపన సంభాషణలు

గాంధీ ఇర్విన్ గారల రహస్య చర్చ

ఫలితము మబ్బులలో నూగులాడుచున్నది

గాంధీమహాత్మునికిని, ఇర్విన్ ప్రభువు గారికిని, ప్రథమ సమావేశము ఢిల్లీనగరమునందు ఫిబ్రవరి ౧౭ వ తేదిన జరిగినది మహాత్ముని బసనుండి రాజప్రతినిధి భవనమునకును, నాలుగుమైళ్ల దూరము గలదు మహాత్ముడు [illegible] మైళ్లు మోటారులో పోయి [illegible]మైలు నడచి అటుపిమ్మట మోటారుపై నెక్కి రాజప్రతినిధి భవనమువద్ద దిగెను ౨-౧౫ గంటలకు సంభాషణలు ప్రారంభమయ్యెను రాజప్రతినిధి పఠన మందిరములోనికి పెడలి మహాత్ముడు [illegible], ఇర్విన్ ప్రభువు తలుపులు మూసివేసికొనిరి ఆగదిలో మరెవ్వరును లేకుండిరి సాయంత్రము ౫-౨౦ గంటల వరకు ఇరువురు సంభాషించుచునే యుండిరి అటు పిమ్మట మహాత్ముడు బయటకు వచ్చెను

ద్వితీయ సమావేశము

ఫిబ్రవరి ౧౮ వ తేదిన ౨-౩౦ గంటలకు మహాత్ముల రాజప్రతినిధి భవనమునకు వచ్చెను నాడు సం [illegible] [illegible] చర్చ [illegible] జరిగెను [illegible] [illegible] గంటలవరకు

శాసనసభలో ప్రజాప్రతినిధులు.

(పండిత కేశవ రావుగారు).

మనరాష్ట్రపు శాసనసభ యొక్కయుక్తియే వేరుతరుగాగలదు. అందులో అధికారేత ప్రతినిధుల స్వాతంత్ర్యయముతో పనిచేయునట్టి అవకాశము తచ్చుగ నొనగబడును. ఎందుకనగా వీరిసంఖ్య అధికార ప్రతినిధుల సంఖ్యకన్న తచ్చుగాగలదు. బ్రిటిషు ఇండియాయొక్క ప్రతిప్రాంతములోని శాసనసభలను చూచినచో నచట ప్రభుత్వప్రతినిధులు చాలతక్కువగా నుండుటయేగాక వారు నామమాత్రముగానుందురు. ప్రజాప్రతినిధులే అవసరముగూర్చి ఆలోచించి సభాకార్యములు నిర్వహించెదరు. ఈసంస్థానములో ప్రజాసామాన్యమునకు ప్రతినిధులను తోలుటకెట్టి యధికారమునులేదు న్యాయవాదుల పక్షమునను, జాగీర్దారుల పక్షమునను, మాత్రమే నిద్దరిద్దరు ప్రతినిధులను త్రోలుటకధికారముకలదు. మరియిద్దరు ప్రభుత్వేతర ప్రతినిధులను నియమించునధికారము ప్రభుత్వము వారేయుంచుకొనిరి. ౨౩ గురుసభ్యులలో ౬ గురుప్రభుత్వేతర-సభ్యులును, ౧౭ గురు ప్రభుత్వసాధారణ సభ్యులుందురు.

ప్రభుత్వేతర అసాధారణ సభ్యులు వేరగాగలరు, వీరిని గూర్చిముందు వివరించెదను. కాని బ్రిటిషు ఇండియా శాసన సభలయందు ప్రతినిధులీ విధముగ గలరు.—

రాష్ట్రము పేరు	ప్రజాప్రతినిధుల సంఖ్య	ప్రభుత్వసభ్యుల సంఖ్య
(౧) స్టేటుకౌన్సిలు	౬౩	౧౭
(౨) భారతశాసనసభ	౧౦౮	౨౬
(౩) మదరాసుశాసనసభ	౧౦౮	౨౪
(౪) బొంబాయి ,,	౮౪	౨౨
(౫) బెంగాలు ,,	౧౧౮	౨౨
(౬) బెహారు ,,	౮౫	౧౦
(౭) పంజాబు ,,	౭౬	౧౧
(౮) బర్మా ,,	౮౧	౨౨
(౯) మధ్యపరగణాలు,,	౫౮	౧౧
(౧౦) అస్సాం ,,	౪౧	౧౨

ఇవిగాక దక్షిణ హిందూస్థానములోని స్వదేశీ సంస్థానముల శాసన సభలందీ విధముగ గలదు—

సంస్థానము పేరు	ప్రజాప్రతినిధులు	ప్రభుత్వప్రతినిధులు
మైసూరు	౩౦	౨౪
తిరువాన్కూరు	౫౬	౧౬
కొచ్చిన్	53	

సంస్థాన

౧౩౩౯ ఫ.

సుంకపు శాఖానివేదిక

౧౩౩౯ ఫ. సుంకపుశాఖ [కరోడ్గిరి] నివేదిక ఈవారమునందు ప్రకటింపబడినది. దానినుండి దిగువభాగములు ముద్రితములు:

ఆ దా య ము.

నివేదికాకాలమున మొత్తము ఆదాయము రు ౧, ౭౫, ౫౩, ౮౯౩ లు. గతసంవత్సరము రు ౧, ౮౪, ౦౦, ౮౩౦ లు. అనగా రు ౮, ౪౯, ౯౨౭ లు తచ్చు. మొత్తముఆదాయములో ఖనుపదారిగల ప్రదేశపు వర్తకమువలన రు ౧, ౪౬, ౧౬, ౭౨౬ లు. వచ్చినవి దీనిలో రు ౬౫, ౯౬౩,ల వివిధ రాబడియు, హైద్రాబాదు సికింద్రాబాదు నగరముల ఓక్ట్రాయి(Octroi) రాబడి రు ౨, ౫౪, ౦౫౮ లును. చేరియుండలేదు. సరిహద్దులపై రు ౨౬, ౧౪, ౧౪౬ లు వసూలుచేయబడినవి

ఎగుమతి దిగుమతుల రాబడి

మొత్తముఆదాయము రు౧,౭౫,౫౦,౯౯౩ లోదిగుమతులవలన రు ౮,౦౩,౭౮౯ లును, ఎగుమతులవలన రు ౯౬,౯౪,౧౪౨ లును, వివిధరాబడి వలన రు ౬౫,౯౬౩ లును, వచ్చినవి, కేవలము రైల్వేచే కలిగిన ఆదాయముచూడ దిగుమతుల వలన రు ౬౦,౪౭,౭౪౬ లును, ఎగుమతుల వలన రు౭౯,౬౨,౯౮౧ లును, వచ్చెను సరిహద్దు వ్యాపారము యొక్క రు ౨౬,౧౪,౧౪౬లలో దిగుమతుల వలన రు ౮,౨౧,౯౮౪ లును, ఎగుమతుల వలన రు ౧౯,౧౨,౧౬౨ లును, వచ్చెను.

సగటు సుంకపుపన్ను

రాష్ట్రము యొక్క జనసంఖ్య బట్టిచూడ సుంకపుపన్ను ప్రతివ్యక్తి రు ౧-౬-౬ లు చెల్లింపవలసి వచ్చుచున్నది. వర్తకపు సరకులపై పన్నెక్కినను అవస్తువు లుపయోగించు వారు భరించగలుగు చున్నారు. అయినను ధాన్యముల ఎగుమతులపై సుంకపుపన్ను విధించిన రైతులు నుకసానాపముగ చెల్లింపవలసి వచ్చు చున్నది. ఏలయన రైతులు తాము పండించిన ధాన్యము చాలకాలము నిలువ యుంచ జాలరు.

ఇనుము కత్తులు మున్నగునవి	రు ౪౬, ౫౦౦
నూలు	రు ౩౮, ౫౦౦
వస్త్రములు	రు ౨౭, ౨౩౦
మోటారులు, ఇతరములు	రు ౨౩, ౫౦౦

మధిర జిల్లాలో దిగువ విధముగ తగ్గుదల సంభవించెను:—

పశువులు రు ౧౯, ౮౦౦

పత్తి రు ౧౨, ౭౦౦

ధాన్యపు ఎగుమతి రు ౬, ౧౦౦

హెచ్చుదల

ఇది యిట్లుండ దిగువ జిల్లాలలో గతవత్సరముకన్న ఈ విధముగ హెచ్చు రాబడివచ్చెను:—

గోదావరి	రు	౧, ౯౫, ౪౦౦
ఉస్మానాబాదు	రు	౧, ౦౪, ౨౦౦
వరంగల్లు	రు	౮౬, ౦౦౦
రాజూర	రు	౫౭, ౪౦౦

(సశేషము)

స్వామి రచించిన పద్య స్తవము

లు. వెల రు ౪-౮-౦

ముగ గలదు. ఇంతికంటె

రు. ౨-౮-౦

[illegible]

[illegible]

REG No N 45 REG. No. M 4185

గోలకొండపత్రిక
తూర్పు బజారు హైదరాబాదు దక్కను.

సంవత్సరము చందా

	రు. ౩-౦-౦
అర్ధ ,,	౧-౧౨-౦
విడి పత్రిక	౦-౦-౪

Printed and published by G. Ramakrishna Reddy at Golakonda Power Press, Hyderabad, Editor K. Balakrishna Reddy